విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

ఆదివారం 03 మార్చి 2024 8 పేజీలు

జిల్లాలో పర్యటించనున్న అగ్రనేతలు

- 6న ముఖ్యమంత్రి జగన్, 7,8 నారా లోకేష్, 9న టీడీపీ అధినేత చంద్రబాబు
- 10న మళ్లీ జగన్
- అగ్రనేతల పర్యటనలతో వేడెక్కిన రాజకీయం
- ఏర్పాట్లలో వైసీపీ, టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీ, తెలుగుదేశం అధినేతల పర్యటనలతో జిల్లాలో రాజకీయం వేడెక్కింది. ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాలలో పర్యటించి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ కూడా విడుదలైంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసిన తరువాతే సార్వత్రిక ఎన్నికలకు వెళ్తామని గతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. దీనిలో భాగంగానే పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించేందుకు ఈ నెల 6వ తేదీన జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై అధికార పార్టీ నేతలు నిమగ్నమయ్యారు. మరోపక్క తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 7,8 తేదీల్లో శంఖారావం పేరుతో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ముందుగా 3,4,5 తేదీల్లో నారా లోకేష్ పర్యటన ఉంటున్నట్లు ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వలన ఆ తేదీల్లో లోకేష్ పర్యటన వాయిదా పడింది. మళ్లీ 7,8,9 తేదీల్లో నారా లోకేష్ పర్యటన ఖరారైంది. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గ పరిధిలోని నారా లోకేష్ బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇదిలా ఉండగా రా కదిలిరా పేరుతో నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన పశ్చిమ ప్రాంతంలో పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారైంది. ఇప్పటికే నారా చంద్రబాబు నాయుడు గత నెలలో కనిగిరిలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని బహిరంగసభను కనిగిరిలో నిర్వహించిన విషయం విదితమే. మళ్లీ రా కదలిరా పేరుతో 9వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి 6వ తేదీన వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించిన తరువాత 10వ తేదీన మేదరమెట్ల సమీపంలో ఇసుకల గుడిపాడు వద్ద సిద్ధం సభలో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి శనివారం ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ ఒంగోలులో సమావేశమయ్యారు. 10వ తేది సిద్ధం సభకు ఏర్పాట్లను పరిశీలించారు. అగ్రనేతల పర్యటన సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నేతలు ఏర్పాట్లలో నిమగ్నమై సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గెలుస్తామన్న ధీమాతో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తూ అగ్రనేతల పర్యటనల విజయవంతంపై దృష్టి సారించారు.

పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఐదు సంవత్సరాలలోపు గల చిన్నారులకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించి పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు. పోలియో వ్యాధిని రూపుమాపేందుకు పోలియో చుక్కలు వేయించడమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు సుమారు 2.40 లక్షల మంది ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలను వేయ దానికి 1,840 బూత్‌లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సుమారు 7,500 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని మొబైల్ బృందాలతో పాటు, 48 ట్రాన్సిట్ బృందాలు పర్యవేక్షించనున్నారని తెలిపారు. వలస జనాభా, సంచార జాతులు, మురికివాడలు, ఇటుక బట్టీలు, ఇతర మారుమూల ప్రాంతాలపైనా దృష్టిపెట్టి, అక్కడి పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేయించడానికి మిగతా 2 లో ...

సూపర్ సిక్స్ పథకాలను

ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెంలోని అతిథి గృహంలో బల్లికురవ మండలం లోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ బూత్,పేజీ నేస్తం సభ్యులతో గొట్టిపాటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన మళ్లీ రావాలన్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారని గ్రామలలోని నేతలందరూ ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించాలనరు. అనంతరం నిన్న జరిగిన వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి మీడియా సమావేశంపై స్పందిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో సూత్రధారులు పైన విచారణ మిగతా 2 లో ...

భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు సీఎం కావాలి

- టీడీపీతోనే రాష్ట్ర పునర్నిర్మాణం
- టీడీపీకి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలి
- వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : భవితరాల భవిష్యత్తుకు టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అవశ్యమని, ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందన్నారు. అభివృద్ధిలో పరుగులు తీయాల్సిన రాష్ట్రం అచేతన స్థితిలో ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రభాగాన ఉంటే నేడు అదమస్థితిలో ఉందన్నారు. రాష్ట్రం మళ్ళీ గాడిలో పడాలంటే విజనరీ అనుభవం ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీకి మద్దతు ప్రకటించాల్సిన సమయం రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీకి మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గత నాలుగున్నరఏళ్ళుగా అరాచకం విధ్వంసం దోపిడీ తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజలందరూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు యువత స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

జగన్ పాత్రపై విచారణ జరపాలి

మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. రాజకీయ లబ్దికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందని ఆరోపించారు. గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని ప్రశ్నించారు. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారో సమాధానం చెప్పాలన్నారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు వివరించాలన్నారు. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారని, బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వివేకా ఎలా చనిపోయారో జగన్‌కి తెలుసు, మరిదాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి సీఎం కాగానే మిగతా 2 లో ...

'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి గ్రామంలో శనివారం కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని "బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" పథకం కింద సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రసారం నిర్వహించడం జరిగింది. ఉగ్ర నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరియు ఉగ్ర నరసింహారెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన అమరావతి మన రాజధానిని కాపాడుకోవాలని కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,తిరుపతిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోతులూరి వీరాచారి,గాయం రామిరెడ్డి, పగడాల శ్రీరాములు, సానికొమ్ము వెలుగొండారెడ్డి, దేవి రెడ్డి గోపాల్ రెడ్డి, మరియు పెద్ద గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలను తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా చూడాలన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ఎఎన్ఎం లకు, ఆశాకార్యకర్తలకు, అంగన్‌వాడీ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ వాలంటీర్ల భాగస్వామ్యంతో వందశాతం లక్ష్యాన్ని సాధించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో మరియు అర్బన్ ఏరియాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి ఏ ఒక్క చిన్నారి మిస్ కాకుండా పోలియో చుక్కలు వేసేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం కంకణబద్ధులై పనిచేయాలన్నారు. ఈ నెల 3 తేదీ పోలియో చుక్కలు వేసే సందర్భంలో ఎవరైనా ఇంటి దగ్గర లేకపోతే మరుసటి రోజు నుంచి రెండు రోజుల వరకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రాంతాలలోను ఆర్టీసీ బస్టాండ్ నందు రైల్వే స్టేషన్ నందు మొబైల్ టీముల ద్వారా పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, సిబ్బంది, ఆశావర్కర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)

జరగాలని, రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని హతమార్చారన్నారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు.పేదలు పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు అని హంతకులకు రాష్ట్ర ప్రజలకు,హత్యా రాజకీయాలకు అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం అన్నారు. వంచన,మోసం, కుట్రలు,కుతంత్రాలు చేసే పార్టీకి అభివృద్ధి,సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అన్నారు.సునీత న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా పని చేయాలి

ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ఆర్ఓలకు, ఏఆర్ఓ లకు, నోడల్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఆర్ఓలు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులు పూర్తిగా అవగాహన చేసుకొని తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వర్తించాల్సి వుంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ ప్రక్రియ మొదలు కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల నియమావళిని అమలు చేయడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం చాలా కీలకమైన అంశాలుగా పేర్కొన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ను నిర్వహించడంలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహిస్తే ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. ఎన్నికల సిబ్బంది, అధికారులు అందరూ కూడా భారత ఎన్నికల సంఘం చట్ట ప్రకారం నియమితులవుతారనే విషయాన్ని గుర్తుంచుకుని విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులు కేటాయింపబడిన ప్రతి ఒక్కరూ ఒక గురుతర బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వహించేందుకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలన్నారు. ఏ చిన్న సందేహం ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ తమ బృందాల్లోని అధికారులను ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధం చేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. అభ్యర్థుల ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు ఎక్స్పెండిచర్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఎక్స్పెండిచర్ మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి అంశాన్ని కూడా అబ్జర్వర్లు నిశితంగా పరిశీలిస్తారని, ఎన్నికల సిబ్బంది అందరూ తమ విధులు, బాధ్యతలను తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహిస్తే ఎన్నికల ప్రక్రియ చాలా సులభతరం అవుతుందని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమింపబడిన నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అర్థం చేసుకొని ఎన్ని కల విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘానికి పంపవలసిన నివేదికలను నిర్ణీత సమయంలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కార్యాలయానికి పంపించడంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిర్వహణ పై రూపొందించిన ఆర్.ఓ బుక్ పై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కల్గివుండాలని జిల్లా కలెక్టర్ మరో సారి స్పష్టం చేశారు. తొలుత ఒంగోలు ఆర్.డి.ఓ విశ్వేశ్వర రావు, ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ నుండి చేపట్టాల్సిన విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అడిషనల్ ఎస్.పి నాగేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత, జిల్లాలోని అన్నీ అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలో 6వ తారీఖున వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో గల హెలిపడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సీఎం సభ నిర్వహిస్తున్న స్థలాన్ని అన్ని వైపుల పూర్తిగా పరిశీలించారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్టు దగ్గర ఉన్న కొత్తూరు గ్రామంలో పైలాను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్, వైసీపీ యర్రగొండపాలెం ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పీ నాగేశ్వరరావు, సీఐ రాములు నాయక్, వైసీపీ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, సర్పంచ్ అరుణ భాయ్, దొంతా కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన దేవస్థానంలో సిఎస్పురం మండలంలోని కోవిలంపాడు నారాయణ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ఉదయం నుంచి ప్రారంభమైనాయి. ఈ మహోత్సవములలో ముఖ్యఅతిథిగా ఆలయ వ్యవస్థాపక ఛైర్మెన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణధికారి శ్రీగిరి నరసింహ బాబు ఆధ్వర్యంలో శనివారం ఉ.8.00 గంటలకు గణపతి పూజ కలశస్థాపన నవగ్రహ మండపారాధాన గణపతి మహానారాయణ మూలమంత్ర పంచసూక్త సహిత మహసుదర్శన హెూమములు అత్యంత వైభవంగా జరిగాయి రాత్రి 7.00 గంటలకు మృతికా సంగ్రహ దీక్షాహెూమములు పల్లకీ సేవ గ్రామోత్సవము కన్నుల పండుగగా జరిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరావు, ఉభయదాతలు తులసి సుధాకర్ శ్రేష్టి శ్రీమతి వెంకట లక్ష్మి సుప్రజ.పోరుమామిళ్ల గ్రామం నుంచి భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొనారు.

భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు సీఎం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందన్నారు.తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారన్నారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారని,నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారని విమర్శించారు.కర్నూలులో అవినాష్‌ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే అన్నారు.తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు.జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలన్నారు.ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్‌కు కనీస అర్హత కూడా లేదన్నారు.ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని విలువలు, విశ్వసనీయత,మాట తప్పను మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి,చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు.పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు హంతకులకు,రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు.హత్యా రాజకీయాలకు అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధంవంచన, మోసం,కుట్రలు,కుతంత్రాలు చేసే పార్టీకి అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అని పేర్కొన్నారు.సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందని,వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పొరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు. కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలన్నారు.మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలన్నారు.

తెలుగుదేశంలోకి ఊపందుకున్న వలసల పర్వం :

పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం ఊపందుకుంది.చిన్నగంజాం మండలంలో పెద్దగంజాం పల్లెపాలెం చెందిన 30 మంది యువకులు వీర్రాజు, గోపి, గోవర్ధన్,నాగ శ్రీను,కళ్యాణ్, సాంబశివరావు, కొత్తబాబు,సాయి,నాగరాజు, మురళీ, స్వాములు, శివ,కార్తీక్,గోపి, సురేష్,లక్ష్మీనారాయణ, యేసునాథం, ప్రసాద్, గోపిరాజు శ్రీనులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆసోది సుబ్బారెడ్డి,గొల్లపోతు వెంకటేశ్వర్లు, దండుప్రోలు తిరుపతిరావుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కట్టావారిపాలెంకు చెందిన యువకులు మల్లికార్జున, రాజు, గోపిరాజు, సాయినాథ్, శివనాగు, గోవర్ధన్, వెంకటరమణ, నాగరాజు, రామకృష్ణ, నరసింహారావు, సాయికుమార్,పోలయ్య,పెద్ద పోలయ్య, శ్రీరామ్, గోవింద్,ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన గుడిపూడి అశోక్,గుడిపూడి మోషేక్,చిరు మళ్ళ నాని,నూతలపాటి ఏసోబు,మద్ది వంశీకృష్ణ, మార్టూరుకు చెందిన నేతాజీ నగర్‌కు చెందిన నాగండ్ల తిరుమల,అద్దేటి అనిల్ ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికలలో గొడవలు సృష్టించవద్దు..

విశాలాంధ్ర-దొనకొండ: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎవరూ గొడవలు సృష్టించవద్దంటూ ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలోని నల్లబోతులవారిపాలెం, తెల్లబాడు గ్రామాలలో ఆయన శుక్రవారం రాత్రి పర్యటించారు. అనంతరం ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల వేళ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రిగ్గింగ్‌కు, గొడవలకు, బెదిరింపులకు ప్పాలడరాదని, అలా పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే బైండోవర్ కేసులు నమోదు చేస్తామంటూ హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలపై ఆరా తీసి ప్రజలకు పలు సూచన, సలహాలందించారు. అదే విధంగా వేసవిలో ఆరుబయట నిద్రించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానస్పదంగా గుర్తు తెలియని వారు గ్రామాల్లో కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుడు కాండ్రు కిరణ్ మృతి బాధాకరం : తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల : మండలపరిధిలోని హైదరపేట గ్రామానికి చెందిన విశ్రాంత సైనికుడు కాండ్రు కిరణ్ కుమార్ శుక్రవారం రాత్రి సత్యవతి పేట దగ్గర జాతీయ రహదారిపై జరిగిన యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోవటం చాలా బాధాకరమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు విచారం వ్యక్తం చేశారు. కిరణ్ కుమార్ పార్థీవ దేహంపై మాజీ సైనికులతో కలిసి మువ్వన్నెల జెండాను కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కిరణ్ కుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో యూనియన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు మేకా కొండల రావు, బొడ్డు రమేష్, డి.వెంకటేశ్వర్లు, రుఖ్మధర రావు, బొలగాని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, కేవీఎన్ ప్రసాద్, జీడుగు శ్రీనివాసరావు, సుబేదార్ మేజర్ శ్రీనివాసరావు, వసంత రావు, నాగి రెడ్డి, పోతురాజు రెడ్డి, తండవయ్య, కొకి ధర్మా రెడ్డి, మాజీ సైనికులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం చీమకుర్తి మండలం ఇలపావులూరు ఎంపీపీ ఎస్ పాఠశాలను, గోనే పర్తివారిపాలెం ఎంపీపీ ఎస్ పాఠశాలను, తరువాత చీమకుర్తి మండలంలోని గాడిపత్తివారిపాలెం హై స్కూల్‌ను, ఉప్పలపాడు హైస్కూల్ చూసుకుంటూ వారు పొదిలి వైపు వెళ్లారు. ఈ పాఠశాలను చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. పాఠశాలలో ఇంకా విద్యను మెరుగుపరచాలని, క్రమశిక్షణతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నప్పుడే విద్య సవ్యంగా అందుతుందని అన్నారు. జిల్లా డీఈవో, మండల ఎంఈఓలు పాల్గొన్నారు.

అద్దంకికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నేతలు

విశాలాంధ్ర-మార్కాపురం : అద్దంకిలో శనివారం రాత్రి జరిగే ఎమ్మార్పీఎస్ సభకు మార్కాపురం ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పందిటి కాశీ రావు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు తరలి వెళ్లారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని పందిటి కాశి రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్సీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాత్రపై విచారణ జరగాలి

ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : కడప మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత్రపై విచారణ చేపట్టాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్దికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చి, గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్‌రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని, సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపడం జరిగిందన్నారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్‌రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలని, సీఎం అయిన తరువాత జగన్‌రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారని, బాబాయిని చంపిన అబ్బాయిని జగన్‌రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని, వివేకానంద రెడ్డి ఎలా చనిపోయారో జగన్‌రెడ్డికి తెలుసునని,ఆ విషయాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారు. జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందని,తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారని,హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పడం జరిగిందన్నారు. నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి అపుతున్నారని,కర్నూలులో అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు. కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది ప్రజలు పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని,మన మాన,ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉద్యాన రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర-కనిగిరి : ఉజ్జన పంటను సాగు చేసే రైతులు వేసవిలో సస్యరక్షణ చర్యలు పాటించాలని ఉద్యానవన శాఖ అధికారి ఎం అంజలి భాయి అన్నారు. శనివారం కనిగిరి మండలం లోని నేలటూరి గొల్లపల్లి గ్రామంలో మిరప, నిమ్మ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. మిరప పంటలు సూక్ష్మ పోషకాల లోపం ఉండటంతో పాటు చెట్లు బలంగా ఏపుగా పెరగడానికి పలు రకాల పోషకాలను వివరించారు. నిమ్మ పంటలో తామర పురుగు, తెల్ల దోమ, ఆకు మడత పురుగు నివారణకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో భుజాన సహాయకులు నజ్మా రైతుల పాల్గొన్నారు.

చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిధులుగా కనిగిరి, పీసీపల్లి మండల విద్యాశాఖధికారులు నారాయణారెడ్డి, సంజీవి పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. క్రమశిక్షణతో కూడిన విదతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని నిర్దేశించారు. ప్రధానో పాధ్యాయులు రాఘవ, మాధవ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రామశర్మ, ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, డి వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, భాస్కర్, నారాయణరెడ్డి, రమణయ్య, శ్రీనివాసులు, రత్నకుమారి, వయోలారాణి పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

విశాలాంధ్ర-కనిగిరి :

కనిగిరి పట్టణానికి చెందిన బావర్చి హోటల్ యజమాని షేక్ కరిముల్లా కుమారుని నిశ్చితార్థ వేడుకలు పొదిలిలో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నిశ్చితార్థ వేడుకలకు కనిగిరిలోని వైసీపీ నాయకులు, పట్టణ ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొని వధూవరులు షారుక్ -సుష్మాలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్,ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, ఏపీ వైద్య విభాగ వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీకృష్ణ, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, అంజుమన్ ఇస్లామియా కమిటీ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ లతీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి, ఫిజియోథెరపీ వైద్యులు షేక్ నాయబ్ రసూల్, విద్యుత్తు ఏఈ షేక్ లతీఫ్, ఉపాధ్యాయుడు జానీ లతీఫ్ తో పాటు చైతన్య రెడ్డి, షేక్ సంధాని, రవీంద్రారెడ్డి, ఫణీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని ఉమామహేశ్వర జూనియర్ కళాశాలను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి జరుగుచున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి పరీక్షా హాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు గురించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతరులు ఎవరూ పరీక్ష కేంద్రాలలోకి రాకుండా చూడాలన్నారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ ప్రశాంతంగా పరీక్షలు నిర్వహిస్తుండడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. యనాథన్, డిపార్ట్మెంట్ అధికారి కుసుమ కుమార్ తదితరులు ఉన్నారు.

మహిళపై లైంగిక వేధింపుల కేసు నమోదు

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లి మండలంలోని వాకంవారిపల్లి గ్రామానికి చెందిన కనపర్తి చెన్నక్రిష్ణమ్మ అనే మహిళను అదే గ్రామానికి చెందిన కనపర్తి మాలకొండయ్య భార్య గోవిందమ్మ కుమారుడు కొండలరావు గత కొంతకాలంగా వేధిస్తున్నాడంటూ బాధిత మహిళ శనివారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు ఎస్ రావమ్మ ఎం విజయ అనంతలక్ష్మి అంజమ్మ కనిగిరి మండల సిపిఐ కార్యదర్శి జి పి రామారావు బాలిరెడ్డి తదితరులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎస్సై టి రమేష్ బాబు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసామని తెలియజేశారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర- కొనకనమిట్ల : దేశవ్యాప్తంగా నేడు ఆదివారంజరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పై శనివారం మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వైద్యాధికారి బాలయ్య మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు ఆదివారం కేంద్రాలతో చుక్కలు వేస్తారని సోమ మంగళవారాలలో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటా తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందన్నారు బస్టాండు రైల్వేస్టేషన్లో కూడా ఆరోగ్య సిబ్బంది చెక్కులు తారని ప్రయాణంలో ఉన్నవారు తమ బిడ్డలకు చుక్కలు విధిగా వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సురేఖ పీహెచ్ఎల్ శైలజ హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి హెచ్చి శ్యామలాదేవి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు | ఆదివారం 03 మార్చి | 2024

పాఠశాల విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-కొమరోలు : 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ నెల 3వ తేదీ ఆదివారం రోజున దగ్గరలో ఉన్న పోలియో కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేపించాలి అని వైద్యశాఖ అధికారులు తెలిపారు. కొమరోలు లోని ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు పోలియో చుక్కలు వేయించాలంటూ ప్రజలకు అవగాహన పరుస్తూ శనివారం స్థానిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిపించాలని డాక్టర్ చైతన్య దీపక్ తెలిపారు.

కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగరాజు కుంట గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో పౌర సరఫరా శాఖ వారి ఆధ్వర్యంలో పిఎసిఎస్ రేగడిపల్లి వారు శనివారం కందులు కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ సొసైటీసీఈవో యు రమణారెడ్డి మండల వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగ లక్ష్మి ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో నాగరాజు కుంట వాగుమడుగు చిన్నారి కట్ల గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో కందులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా కేంద్రాల పరిధిలోని రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ఆధార్ కార్డు తీసుకుపోయి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కొనుగోలు చేసే రోజు ధరను బట్టి జాయింట్ కలెక్టర్ ధరను నిర్ణయిస్తారనీ కొనుగోలు చేసిన మూడు రోజులలో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి తిరుపతయ్య, జి రవితేజ ,రమేష్ గంగయ్య ,ఏ సాయి లక్ష్మి ,ఎం శ్రీను రైతులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పోలియోను సమూలంగా నిర్మూలించేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. నేటి నుంచి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో వ్యాధిబారిన పడకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిల్లలకు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా చుక్కల మందు వేయించాలని సూచించారు. తొలిరోజు ఆదివారం ఏర్పాటు చేసిన 46 బూత్‌లు ఒక మొబైల్ వ్యాన్ పోలియో చుక్కల మందు వేసేందుకు సిద్ధం చేశామని మొత్తం 196 మంది వైద్య సిబ్బందితో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యషిత మంజుల తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

చలో అద్దంకికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అద్దంకిలో నిర్వహిస్తున్న హలో మాదిగ చలో అద్దంకి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు జేపీ రాజు ఆధ్వర్యంలో భారీగా బయలుదేరారు. కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నందున వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు జండా ఊపగ వాహనాలు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరి శేఖర్ మాదిగ, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

వైఎస్ సునీత అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి

– టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలని, తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నూకసాని మాట్లాడుతూ బాబాయిని చంపిన అబ్బాయిని ముఖ్యమంత్రి ఎందుకు వెనకేసుకొస్తున్నాడో చెప్పాలన్నారు. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చింది.సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారు.మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు.బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి?వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసు, మరి దాన్ని ఎందుకు దాచాలను కుంటున్నారు? జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది?తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ ఎందుకు అడ్డుపడ్డారు.హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు.నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారు.కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే.తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి.జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలి. ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలి. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదు.ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను,మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలి.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుంది.పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు... హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం.హత్యా రాజకీయాలకు,అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం.వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం. సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదు. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

పీడీసీసీబి బ్యాంకు దోర్నాల బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాలలో పిడిసీసిబి బ్యాంక్‌ను శనివారం మండల కేంద్రం అయినా దోర్నాలలో ప్రారంబించారు. ఈ సందర్బంగా పీడీసిసీబి బ్యాంకు ప్రారంభించిన, పీడీసీసిబి చైర్మన్ ప్రసాద్ రెడ్డి, సీఈఓ కోటిరెడ్డి, డైరెక్టర్ బాలగురవయ్యలు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు. రైతులకు ఈ పిడిసీసి బ్యాంక్ ఎంత కూడా సహాయ పడుతుందని, కనుక రైతులు ఈ బ్యాంకు ద్వారా రుణం రుణాలు తీసుకొని, సకాలంలో రుణాలు చెల్లించాలని తెలియజేశారు. కనుక రైతులు అవకాశాలు వినియోగించుకోవాలని తెలియజేశారు. బ్యాంక్ మేనేజర్ సుబ్బయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, పీఏ.సీ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, పీఏ సీసీఈఓ గురువారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన వెటర్నరీ అసిస్టెంట్లు నియామకం

విశాలాంధ్ర-పామూరు : గ్రామ సచివాలయాల రిక్రూట్మెంట్ 2023లో పశుసంవర్ధక సహాయకులుగా ఎంపికైన వారికి మండలంలో సచివాలయాలకు కేటాయిస్తూ నియామక పత్రాలను ఎంపీడీవో పుట్టారెడ్డి శనివారం అందజేశారు. పామూరు1 సచివాలయంలో షేక్ రుబీనా, రావిగుంటపల్లి సచివాలయమునకు షేక్ కరిష్మా, బోడవాడ సచివాలయమునకు చెరుకూరి సాయి శ్రీవల్లి, బొట్లగూడూరు సచివాలయమునకు ఓగూరి విజయదుర్గ భవానిని కేటాయించారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య ఇల్లు తిరుగుతూ శనివారం గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోవు తెలుగు దేశ ప్రభుత్వంలో ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేర్చే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రణాళికలు రచించిందని ప్రజలందరూ 2024లో తెలుగుదేశాన్ని గెలిపించేందుకు కృషి చేయాలని, కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జి డాక్టర్లకు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని తద్వారా కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఒక మంచి నాయకుడును ఈ ప్రాంతానికి ఎన్నుకున్నట్లు అవుతుందని అన్నారు ఎవరంటే వారికి ఓట్లు వేసి అభివృద్ధికి ఆమడ దూరంలో వెలిగండ్ల మండలాన్ని, కనిగిరి నియోజకవర్గాని ఉంచరాదని రాళ్లపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన కుటుంబ సభ్యుల గ్రామ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ



విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాల స్థాయి విద్యార్థులకు ఆరోగ్య సమాచారం నమోదు చేయుటకు 1-5 తరగతులు, 6-10 తరగతుల విద్యార్థులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసినట్లు ఎంఇఓ పి.ఆంజనేయులు తెలిపారు. శనివారం యర్రగొండపాలెంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, ఆరోగ్యం సరిగా లేక 1,2 రోజులు బడిమానివేస్తే మనం శ్రద్ధ వహించకపోతే శాశ్వతంగా బడికి దూరమయ్యే ప్రమాదం వుందని తద్వారా ఆ విద్యార్థులు జీవితం పాడై పోవటమే గాక డ్రాపవుట్ల సంఖ్య పెరగటం, విద్యాస్థాయి కుంటుబడటం కూడా జరుగుతుందన్నారు. వచ్చేవిద్యాసంవత్సరానికి సంబంధించి 1నుంచి 5 తరగతులు 6000 మంది మరియు 6 నుంచి10 తరగతులు 4250 మంది విద్యార్థులు మండ లంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారనీ అందరికీ హెల్త్ కార్డులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రతీ నెలలో వారికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది వారు పరీక్షలు నిర్వహిస్తారనీ వాటిని నమోదు చేసుకోవాలని సంబంధిత రికార్డులు నిర్వహించు కోవాలన్నారు. హెల్త్ కార్డ్స్ లో విద్యార్థుల వయస్సు, బరువు, ఎత్తు, టీచర్స్ నమోదు చెయ్యాలి. బ్లడ్ గ్రూప్, రక్త హీనత, తరచుగా వచ్చే ఇతర అనారోగ్య సమస్యలు డాక్టర్స్ వచ్చినప్పుడు వారి ద్వారా నమోదు చేయించాలని ఆయన అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కంటే ఉపాధ్యాయుల తోటే ఎక్కువ సమయం గడుపుతారనీ వారి సమగ్ర సమాచారం పై అవగాహన కలిగి వుండాలన్నారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, సీఆర్ఎమ్టీ లు హాజరుకావటం జరిగింది.

రాష్ట్రాభివృద్ధే జగన్ లక్ష్యం

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు పీఎల్‌పి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టణంలో పెద్ద ఎత్తున మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డిలు కంభం రోడ్డులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నా, జంకెలు మోటారు వాహనాలపై పట్టణంలోని చెన్నరాయునిపల్లెలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు గత ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి చేపట్టిని కార్యక్రమాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ జగన్ ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీరందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గత ఐదు సంవత్సరాల జగన్ పరిపాలన కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని అన్నారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు జరుపుతున్నారని అన్నారు. . ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణాధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ శ్రీనివాస్, శ్రీ లక్ష్మీచెన్నకేశవ దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసీపీ పార్టీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అన్నా రాంబాబుకు గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో మహిళలు హారతులిచ్చి తిలకం దిద్దారు. ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న సందర్భంగా అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డిలకు వైసీపీ నాయకులు పీఎల్‌పి యాదవ్, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు.

నరేంద్రవర్మపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించం

టీడీపీ పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నీతి నిజాయితీ కలిగిన మా నాయకుడు నరేంద్ర వర్మపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించమని టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు అన్నారు.శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గొలపల శ్రీనివాస రావు మాట్లాడుతూ లేవుట్ అనుమతులకు గాని,బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్‌కి గాని,అక్రమ ఇసుక క్వారీల వారి వద్ద గాని ఎలాంటి ముడుపులు స్వీకరించి ఉండలేదని ఎమ్మెల్యే కోన రఘుపతి గాని మీ అనుచరులు గాని మీ కుటుంబ సభ్యులు గాని నిజాయితీగా వచ్చి ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు.నిజాయతీ కలిగిన మా నాయకుడు నరేంద్రవర్మ గురించి విమర్శించే నైతిక అర్హత మీకు గాని,మీ వాళ్లకు లేదన్నారు.అభివృద్ధి అని చెప్పుకుంటూ చీలురోడ్డు సెంటరులో డివైడర్‌ని సంవత్సరం క్రితం నిర్మించి మళ్లి పడేసి కట్టడం బాపట్లను అభివృద్ధి చేసినట్టా అని అన్నారు.ఇంజినీరింగ్ కాలేజి వద్ద నుండి మార్కెట్ యార్డు వరకు 100,80,60 అడుగుల రోడ్లు నిర్మించి అభివృద్ధి అని చెప్పుకుంటూ ఎంతో మంది దగ్గర నీవు సూట్కేసులు తీసుకున్నది యాదార్థం కాదన్నారు. భావన్నారాయణ స్వామి గుడి వద్ద నుండి ఆంజనేయస్వామి గుడి వరకు స్ట్రెట్ రోడ్డు అని ప్రగల్భాలు పలికి భావన్నారాయణ స్వామి గుడి వద్ద నుండి గడియారస్థంభం వరకు నీ సొంత బిల్డింగ్కి లబ్దిచేకూరేలాగ, మరలా గడియారస్థంబం నుండి ఆంజనేయస్వామి గుడి వరకు నీకు ముడుపులు ముట్టేలాగ ఎలైన్మెంట్‌ని మార్చడం నిజం కాదన్నారు.మీరు ఇసుక గురించి మాట్లాడే ముందు బధిరుల పాఠశాల వెనుక 100 అడుగుల లోతు మట్టిని త్రవ్వి అమ్ముకుంటుంది నిజాం కాదన్నారు.మరలా దానిని చేపల చెరువుగా మార్చి అనేక రకాలైన వ్యర్థాలను అందులోవేస్తూ కలుషిత వాతావరణంతో ప్రజలను ఇబ్బంది పెడుతుంది నిజం కాదన్నారు.పేదవాడు ఇంటి నిర్మాణం కోసం ట్రక్కు ఇసుక దొరక్కుండా నీ అవినీతి ఇసుక దందా కోసం ఈ నియోజకవర్గంలో వేల మంది పేద ట్రాక్టరు యజమానుల మీద అక్రమ కేసులు బనాయించి ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది మీరు కాదన్నారు.మా నాయకుడు పరిశ్రమలు పెట్టి అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత మా దైతే అనేకమంది వ్యాపారస్తుల పొట్టకొట్టిన ఘనత మీది కాదన్నారు.మీరు 2ఎకరాల దళితుల భూమిలో మంచినీరు తీసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని మీరు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్లె రామ సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధి పేరు చెప్పుకొని రోడ్లు వెడల్పు చేసి సగం దోచుకున్నారు.వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి వీలు లేకుండా చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఫరీద్ మస్తాన్,మందపాటి ఆంధ్రయ్య,కొల్లూరు వెంకట్రావు, పసుమర్తి యలమంద, సలగల సురేష్,సురగని శేఖర్, బొడ్డు గోవింద్, యల్లావుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్థానిక బీసీలకు అసెంబ్లీ టికెట్ కేటాయించండి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలో వలస నాయకులు వద్దని ప్రధాన రాజకీయ పార్టీలన్ని స్థానిక బీసీ నాయకులకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. శనివారం చీరాల అంబేద్కర్ భవన్లో సామాజిక స్పృహ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ చీరాలలో గతంలో స్థానిక నాయకులు గెలిచి చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసారన్నారు. వలస నాయకులు దోచుకు దాచుకో అన్నచందంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాబోయే భవిష్యత్తు తరాల ప్రజలకు నేటి నాయకులు ఎం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. నేటి నుంచి రాబోయే ఎన్నికల కైనా సరే రాజకీయ పార్టీలకు వలస నాయకులు తెచ్చి చీరాలలో పెట్టకుండా ఐక్యతతో ఉద్యమాన్ని రూపొందిద్దామన్నారు. అసెంబ్లీకి వెళ్లేందుకు చీరాల బీసీలు సరిపోరా ఎక్కడ నుంచో బీసీలను తేవాలా అని ప్రశ్నించారు. మంచి చేస్తారని వలస నాయకుని గెలిపిస్తే చీరాల సంపదను సొమ్ము చేసుకుంటున్నారని,రేషన్ బియ్యం,ఇసుకను అమ్ముకోవడం చేస్తున్నారని చీరాల అభివృద్ధిని మరచారన్నారు. చీరాలలో స్థానికులు ఎమ్మెల్యేలైతే ఈ దుస్థితి ఉండదని మెజారిటీ వర్గాలైన బీసీలకు ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు సిటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీసీ,ఎస్సిల నాయకులందరం కలసి గ్రామలలోకి వార్డులలోకి వెళ్లి ప్రజలను చైతన్య పరుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో దేవంగా కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర,బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య,ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ దళిత మహాసభ నాయకులు మాచవరపు జులియన్,బలహీన వర్గాల నాయకులు గోసాల ఆశీర్వాదం,బీసీ ఫెడరేషన్ నాయకులు ఉటూకురి వెంకటేశ్వర్లు, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మోహన్ కుమార్ ధర్మ,దామర్ల శ్రీకృష్ణ,మాచర్ల మోహనరావు,పులిపాటి రాజు,మల్లెల బుల్లిబాబు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : రానున్న వేసవిలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని 20 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మరియు మున్సిపల్ అధికారులతో పర్యటించారు. వేసవిలో నీటి ఎద్దడి తల్లెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రజలు తమ అవసరాలు నిమిత్తం నీటినీ కొనుగోలు చేయకుండా నీటి సరఫరాకు శాశ్విత పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కమిషనర్ రంగారావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.పారిశుధ్య కార్మికులు ప్రజలకు సకాలంలో ఉండి చెత్తా చెదారాలు తీసివేసి వార్డును శుభ్ర పరిస్తే ఆరోగ్య సమస్యలు లేకుండా దోమలు భారీనా పడకుండా ఆరోగ్య వంతులుగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దీప మున్సిపల్ ఏ ఈ కోటేశ్వర రావు వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ సచివాలయం సిబ్బంది ప్రసాద్ రెడ్డి, బ్రంహా రెడ్డి మన్సూర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

విశాలాంధ్ర-కురిచేడు : ఆదివారం పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలు మండలంలో 5117 మంది ఉన్నారని వీరికి పోలియో చుక్కలు వేయడానికి మండలం మొత్తంలో 30 కేంద్రాలు 3 మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆదివారం జరగబోయే పల్స్ పోలియోలో పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా కేంద్రాల వద్దకు తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు అలాగే సంసార జాతులు ప్రయాణికులు రైతు కూలీలు బిల్డింగ్ వర్కర్స్ ఇటుక బట్టీలలో పనిచేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి పోలియో చుక్కలు వేయించుకునే విధంగా చూడాలని తల్లిదండ్రులను కోరారు.

వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆ సంస్థ నిర్వాహకులు బివి రావు ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి మంత్రి మేరుగ నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. పేదలకు వైద్యం అందించడం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన బివి రావు సేవలను కొనియాడారు. అనంతరం స్ఫూర్తి సేవ సంస్థ బివి రావు వారి సిబ్బందిని మంత్రి శాలువాతో సత్కరించారు. ఈ శిబిరంలో షుగరు, బిపి, ఈ సి జి తోపాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ,గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు, ఓబుల్ రెడ్డి, కొంజేటి సురేష్, మున్నంగి వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ పెంట్యాల శ్రీనివాసరావు ,ఉప్పుగుండూరు వాసు, కుమ్మరి సుధాకర్, కొలకలూరి విజయ్ కుమార్, వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ పెంట్యాల శ్రీనివాసరావు, తిమ్మసముద్రం ఎంపీటీసీ సభ్యుడు ఉసురుపాటి రాజు పాల్గొన్నారు.

పలువురికి బూచేపల్లి పరామర్శ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పలు కుటుంబాలను వైయస్ఆర్‌సీపీ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని పులిపాడు గ్రామానికి చెందిన ఏటి పెద్ద గురవయ్య, పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన వాలంటీర్ సరస్వతి నాగేశ్వరావు దంపతుల కుమారుడు అశ్విక్(4) మృతి చెందాడు, వారందరిని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి బిక్షాలు రెడ్డి, మేడగం రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకు అభినందనలు తెలిపిన సర్పంచ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని సింగనపాలెం గ్రామ సర్పంచ్ కందిమల్ల గీతాంజలి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వై నాగరాజును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకేలు అందజేసి స్వీటు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శనివారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులతోపాటు సంచార జాతులు, ప్రయాణికులు, రైతు కూలీలు, బిల్డింగ్ వర్కర్స్, ఇతరులపై ప్రత్యేక దృష్టి సాధించాలని వైద్యాధికారులు కోరారు. పల్స్ పోలియో ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామ పురవీధులలో, మెయిన్ బజార్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.మాల్యాద్రి, పిఈటి పి సుజాత, సి హెచ్ ఓ వెంకటరావు, హెల్త్ ఎడ్యుకేటర్ కే ఏ రాజు, సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ అంజుమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కేయం యం సుభాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతికి ప్రవేశాలు

ప్రిన్సిపల్ ఎల ఆంజనేయులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని వై చెర్లోపల్లి మోట్ల వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతికి ప్రవేశాలు దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. 2024-25 సంవత్సరానికి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి3 తేదీ నుండి31 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. పరీక్ష తేదీ 21-4-2024వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడ్డని తెలియజేశారు. కనుక అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు.

శంఖారావం విజయవంతం చేయండి

కొండపి ఎమ్మెల్యే డోలా బాలా వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర- టంగుటూరు: తెలుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు నారా లోకేష్ 8వతేదీ శంఖారావం కార్యక్రమంలో టంగుటూరు జరుగనున్నదని కొండపి ఎమ్మెల్యే డోలా బాలా వీరాంజనేయస్వామి తెలియజేసారు. మండలంలోని నాయుడుపాలెంలో కొండపి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కొండపి ఎంఎల్యే డోలా బాలవీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్యేస్వామి మంత్రి ఆదిమూలపు సురేష్ పై పలు విమర్శలు చేసారు, వాళ్లపార్టీలో ఉండే రెండో గ్రూపు వారినే కండువాలు కప్పి పార్టీలో చేరుతున్నట్టు మెహర్బానిక కోసం చేస్తున్నారని అన్నారు. ఆయన ఏ నియోజక వర్గంలో కూడా అభివృద్ధి చేయలేదని, అభివృద్ధి చేస్తాను అని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచిన తరువాత నియోజకర్గ ప్రజలకు ముఖం దాటవేస్తారని ఎద్దేవా చేసారు. రాష్ట్రభవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరముందని, అందుకోసం కార్యకర్తలు గెలుపుకోసం కృషిచేయాలని కోరారు. అనంతరం దామచర్ల సత్య మాట్లాడుతూ ఆదిమూలపు సురేష్ అనే వ్యక్తి ప్రతి ఎన్నికలకు ఒక్కో నియోజకవర్గంలో పోటీచేస్తు ఉంటాడు, తెలుగుదేశం పార్టీ తరపునా మాత్రం ఎంఎల్యే స్వామి నాలుగు సార్లు నుండి పోటీ చేస్తున్నారని, ఈ సారి హ్యాట్రిక్ విజయం సాదిస్తారని, సర్వేలన్ని కూడా తెలుగుదేశం పార్టీకే అనుకూలంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలన నచ్చక సొంతపార్టీ ఎంఎల్యేలు, ఎంపీలు టీడీపీ వైపు చూస్తున్నారని, త్వరలో మాగుంట కుటుంబం కూడా పార్టీలో చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండలాధ్యక్షులు కామని విజయకుమార్, జరుగుమల్లి మండలాధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి

సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ

విశాలాంధ్ర-గిద్దలూరు : ఈ నెల మూడవ తేదీ ఆదివారం జరగనున్న జాతీయ పల్స్ కార్యక్రమం సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో కూడా ఈ నెల మూడు నుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆదివారం రోజున జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 85 బూతులను, 08 మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేశామని జనసంద్రంగా ఎక్కువగా సంచరించే చోట రైల్వే స్టేషన్లలో, బస్టాండ్ లలో ప్రధాన కూడళ్ళ వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని తర్వాత మూడు నాలుగో తేదీలు ఆశాలు, ఏఎన్ఎంలు మిగిలిన వారికి ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు అందిస్తారని తెలిపారు. కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పల్స్ పోలియో వేయించుకొని పోలియో మహమ్మారి రాకుండా తరిమికొట్టాలని తల్లిదండ్రులు, ప్రజలు దీనికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణంశెట్టిపల్లె మెడికల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, కోటగడ్డ అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్ మహబూబ్ షరీఫ్, నంద్యాల రోడ్డు అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్ భార్గవ రంగారెడ్డి, కృష్ణంశెట్టిపల్లె, సంజీరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు ,హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్లు ,వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'వరికూటి'



విశాలాంధ్ర-శింగరాయకొండ : మండలంలోని ఊళ్లపాలెం గ్రామానికి చెందిన పురిమి వెంకటేశ్వర్లు (గురుస్వామి) కుమారుడు ఏడుకొండలును కొండేపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు శనివారం నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అడకా శ్రీరాములను పరామర్శించిన 'వరికూటి'

విశాలాంధ్ర-శింగరాయకొండ : మండలంలోని శానంపూడి గ్రామానికి చెందిన సచివాలయ కన్వీనర్ అడకా శ్రీరాములును శనివారం శానంపూడికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల కాలంలో శ్రీరాములుకు గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరాములను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులన అడిగి తెలుసుకొని అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన ఎంట మండలపార్టీ అధ్యక్షులు సామంతుల రవి కుమార్‌రెడ్డి, రాయి పేరాజు, బ్రహ్మయ్య, గ్రామధ్యక్షులు మాదాల నారాయణ, నరసింగరావు, ఆదిపోగు చిన్న, జేసీఎస్ మండలాధ్యక్షులు తన్నీరు సుబ్బారావు, సాయికోటి, బాలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూనూరులో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని పూనూరు గ్రామంలో పర్యటించారు.గ్రామానికి చెందిన గన్నమనేని చంద్రశేఖర్ కుమారుడు సతీష్ వివాహం సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన బాబు షూరిటీభవిష్యత్తు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తెలియజేయాలని తెలిపారు.అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు.ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు బోయపాటి సాంబశివరావు,ఈరపానేని వాసు,ఈదల అనిల్ కుమార్,రాము, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మినీ ఫ్రిజ్ బహూకరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు ఆ సంఘం రాష్ట్ర నాయకులు మోర్తాల బాలిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా వనరుల కేంద్రానికి మినీ ఫ్రిజ్ ను బహుకరించారు. ఎంఈఓలు కె. కాశయ్య, సీవీ రమణారెడ్డిలు మాట్లాడుతూ ప్రతి రోజూ ఉపాధ్యాయులు కార్యాలయానికి రాకపోకలు సాగిస్తుంటారని, వేసవి కాలం కావడంతో మినీ ఫ్రిజ్ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు రమణారెడ్డి, భాస్కర్, బంగారు రెడ్డి, పాండు రంగారావు, శ్రీనివాసులు, యూటీఎఫ్ నాయకులు ఇండేల రాజశేఖర్ రెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు నాగమల్లి ప్రసాదరావు ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధి చూపని పాలక పార్టీలు

విశాలాంధ్ర - మార్టూరు : దివ్యాంగుల సంక్షేమం పట్ల పాలక పార్టీలలో చిత్త శుద్ధి లేదని మహమ్మద్ భాషా అన్నారు. మార్టూరులోని విశ్రాంతి ఉద్యోగుల భవనం సమావేశం జరిగింది. సమావేశానికి గడ్డం జాన్ అధ్యక్షుడుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం పట్ల పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని ఆయన దుయ్యబట్టారు. జన్యుపరమైన కారణాల వల్ల అంగవైకల్యం గల వారి సంక్షేమం పట్ల పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. వీరిని కేవలం ఓటర్లుగా చూస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం వైపు ప్రభుత్వాలు నిధులు కేటాయించే ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. వికలాంగులకు పరికరాలు, యంత్రాలు ఏర్పాటు చేయాలని, అర్హులకు నివేశస్థలాలు ఇవ్వాలని, పెరిగిన ధరల కనుగుణంగా వికలాంగుల పెన్షన్‌ను రూ.6000లకు పెంచాలని, గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చే నిధులు 5లక్షలకు పెంచాలని, గృహాలకు 300యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని, వంటగ్యాస్‌ను 6 సిలిండర్లు ఉచితంగా సరఫరా చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మహ్మద్ బాషా, సాయి మండల అధ్యక్షుడు ఉప్పలపాటి అచ్యుత రామరాజు కార్యదర్శిగా గడ్డం జాన్, కోశాధికారిగా ఆవుల రత్తయ్య, సభ్యులుగా మీరావలి, కోట వెంకట సుబ్బారావు, కొమెర శ్రీనివాసరావు, వేళ్ళ వసుంధరలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సామాజిక వందనాలతో మార్టూరు మండల వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పలపాటి అచ్యుత రామరాజు ఎన్నికైనారు.

మహిళా దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు : మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా కళావేదిక ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు చర్చి సెంటర్ వద్ద గల ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణంలో గల ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు మేలుకో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజా కళావేదిక అధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కోలాటం మాస్టర్ నందవరపు జాన్ సాహెబ్ గారికి ఆత్మీయ సన్మానం జరుగుతుందని మరియు పలువురు మహిళలకు పుర ప్రముఖులచే సత్కారాలు అందించడం జరుగుతుందని కనుక ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పల్స్‌పోలియో విజయవంతం చేయాలని ర్యాలీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలు 3926 మంది పోలియో చుక్కలు వేయటానికి గాను మొత్తము 47 పోలియో బూతులు మరియు ఒక ట్రాన్సిట్ పాయింటు ఒక మొబైల్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్ దియోతి, సిహెచ్ఓ వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి అమ్మ ఎంఎల్‌హెచ్‌పిలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంఖారావం సభా ఏర్పాట్లను పరిశీలించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఈ నెల 7వ తేదీన గిద్దలూరులో నిర్వహించనున్న శంఖారావం కార్యక్రమం ఏర్పాట్లు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఒంగోలు-నంద్యాల రోడ్డు పెట్రోల్ బంకు సమీపంలో నిర్వహించనున్న సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన టీడీపీ ముఖ్య నాయకులతో కలసి పరిశీలించారు. మార్చి 7వ తేదీ గురువారం ఉదయం జరిగే శంఖారావం సభకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, టిడిపి నాయకులు నంది శ్రీను, దుత్త బాల ఈశ్వరయ్య, కడియం శేషగిరి, గోడీ ఓబుల్ రెడ్డి, పెద్ద భాష, జాకీర్, బి గోపాలకృష్ణ యాదవ్, మహానంది యాదవ్, పందిలపల్లి శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలను సందర్శించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : శనివారం గిద్దలూరు పట్టణంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాలలో పేదలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలు డాక్టర్ సుధాకర్‌రావును అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజల ఆర్థికంగా వెనుక బడినందున వారికి వైద్య సౌకర్యాలు అన్ని అందుబాటులో ఉండేలా చూడాలని, వృద్దులు మహిళలు ఎక్కువగా వస్తుంటారు కనుక ఎక్స్‌లేటర్ సౌకర్యం కల్పించాలని, హాస్పిటల్‌లో ఉద్యోగులను పూర్తి స్థాయిలో నియామకం ఉండేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైద్య శాలలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ, జిల్లా ప్రచార కన్వీనర్ కాసులు, సీనియర్ బీజేపీ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు నజీర్, పట్టణ మైనార్టీ మోర్చ జనరల్ సెక్రెటరీ షరీఫ్ మోర్చ టౌన్ అధ్యక్షులు కార్తిక్, ఇబ్రహీం, అనీఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా ప్రజలకు సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో "నో యాక్సిడెంట్ డే" నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి, వాహన చోదకులకు, ప్రయాణికులకు రహదారి భద్రత నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవని, మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటున్నామన్నారు. పోలీసులు విధించే జరిమానాలు, కసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వెంట తెచ్చుకుని పోలీసులు కనిపిస్తే ధరించడం, లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలించుకోవడం చేస్తున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల బారిన నుండి బయటపడవచ్చునని, కొద్దిపాటి గాయాలతో ప్రాణాలు కాపాడు కోవచ్చునన్నారు. చిన్నపాటి దూరమైనప్పటికీ ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

చెరుకూరు ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : గత తొమ్మిది రోజుల నుంచి పర్చూరు మండలం చెరుకూరు ఆంధ్ర కేసరి మెమోరియల్ రెసిడెన్సి ఎయిడెడ్ పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం దొరికింది. బాపట్ల పరిధిలోని పర్చూరు డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు కారంచేడు మండల విద్యాశాఖ అధికారి, పర్చూరు మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల దగ్గరకు వెళ్లి వారిని పాఠశాలకు తీసుకువెళ్ళు రిజిస్టర్లో సంతకాలు చేయించి వారి సమస్యను జిల్లా కలెక్టర్‌కి రిపోర్టు సమర్పిస్తున్నారు. సమస్యను పరిష్కరించినందుకు బాపట్ల డీఈఓ కి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ అభినందనలు తెలుపుతూ మూడో తేదీ నిర్వహించే నిరాహార దీక్ష కార్యక్రమమును సమస్య పరిష్కరించినందుకు తాత్కాలికంగా విరమించామని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ గిల్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

తెగుళ్ల నివారణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వేరుశనగ పంటపై వచ్చు తెగుళ్ళు, వాటి నివారణ అందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విషయమై శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ రైతులకు వేప పిండి, వేపనూనె, తెగుళ్ల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు రమాదేవి, సుశీల, శాస్త్రవేత్త ఓబియా పాల్గొన్నారు.

37మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎట్రవారిపాలెంకు చెందిన ఎట్ర రేడంకా రెడ్డి ఆధ్వర్యంలో 37మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా టీడీపీ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు రైతులకు అవసరం

విశాలాంధ్ర - కర్లపాలెం : ఈ క్రాప్ నమోదు రైతులకు ఎంతో అవసరమని ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు అన్నారు. మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయంలో రబీ సీజన్‌కు గానూ ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంట పొలాల రైతుల లిస్ట్ డిస్ప్లే కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఈ క్రాప్ వలన కలుగు ప్రయోజనాలను గ్రామస్తులకు తాంద్ర సాంబశివరావు వివరించారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

టీడీపీ నాయకులకు దామచర్ల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్క కార్యకర్త సన్నద్ధం కావాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజక వర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. స్థానిక ఒంగోలు నియోజక వర్గం టిడిపి కార్యాలయంలో శనివారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. దామచర్ల మాట్లాడుతూ సమరానికి సమయం లేదన్నారు. ప్రతి ఒక కార్యకర్త ఒక సైనికుడిగా అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. 5 సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి అని చెప్పుకునే బాలినేని ఒంగోలుకు చేసింది ఏమీ లేదన్నారు. చెప్పుకోతగ్గ ఒక్క ప్రాజెక్టునూ తెచ్చింది లేదన్నారు. అటువంటి వ్యక్తికి ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లష్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 2వ డివిజన్ లోని కేసరాజుగుంట ప్రాంతానికి చెందిన వైసీపీ యువ నాయకులు గుంటూరి యోహాను, బొమ్మిడి భాస్కర్, సైకం డేవిడ్, బొమ్మిడి యోహాను తదితరులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. వారితో పాటు సుమారుగా 45 మంది యువతకు జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.

ఒకటే రాజధాని అమరావతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చీరాల : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 7వ తేదీ గుంటూరులో జరిగే ఒకటే రాజధాని అమరావతి కార్యక్రమంను జయప్రదం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు పిలుపు నిచ్చారు. శనివారం చీరాల డ్రైనేజి గెస్ట్ హౌస్‌లో చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ దేవరపల్లి రంగరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. గంటా అంజిబాబు మాట్లాడుతూ ప్రశ్నించలేని అధికార ప్రతి పక్షాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం దురదృష్టకరమని కాంగ్రెస్ అంటే నమ్మకం బీజేపీ అంటే అమ్మకమని అభివృద్ధి సంక్షేమం సమంగా నడిపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎవరో చెబితే సభలు పెట్టడం సరికాదని స్థానికులకు టికెట్ అడగాలి కానీ కులం పేరిట అసెంబ్లీ టికెట్ అడగవద్దని పెద్దలను కోరుతున్నామన్నారు.చీరాల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆఖరి పదేళ్ళలో చీరాలలో ఎం అభివృద్ధి జరిగిందో పాలకులు చెప్పగలరా అని ప్రశ్నించారు.ఇప్పటి వరకు అందరికి అవకాశాలు ఇచ్చారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

సీఎం జగన్‌ను గద్దె దించేందుకు మహిళలు సిద్ధం

మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం.విజయమ్మ

విశాలాంధ్ర-కనిగిరి : సీఎం జగన్మోహన్ రెడ్డిని గద్దె దించేందుకు రాష్ట్ర మహిళలందరూ సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం.విజయమ్మ హెచ్చరించారు. గత ఎన్నికల ముందు దశల వారీగా మద్య నియంత్రణ చేస్తానని హామీని అమలు చేయకుండా మహిళలు నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రికి సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్రంలో మహిళలపై అనేక రకమైన దాడులు జరుగుతున్న వైసిపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. శనివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య కనిగిరి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మహిళల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి అనంతలక్ష్మి, గౌరవ అధ్యక్షుడు ఎస్. రావమ్మ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వైయస్ జగన్ మధ్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వానికి ప్రధాన వనరుగా మార్చుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి రాజకీయ పార్టీ మధ్య నిషేధం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయాలని లేకపోతే మహిళా సమైఖ్య ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులచు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్ పెరిగి పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారని మహిళలు సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కనిగిరి పట్టణ మహిళా సమైక్య నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైఖ్య నాయకురాలు జిపి గాయత్రి, ఆ అంజమ్మ, ఏం సులోచన సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసీంవలి, చెన్నయ్య ఇతర మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరల సమావేశం ఏర్పాటు చేశారు.కొండయ్య మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందన్నారు.లేకుంటే గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్ రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పారని ప్రశ్నించారు.మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు.వివేకా ఎలా చనిపోయారో జగన్‌కి తెలుసు,మరిదాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారన్నారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారని గుర్తుచేశారు.కర్నూలులో అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి వస్తే వైకాపా నాయకులు ఉద్రిక్త వాతావరణం సృష్టించారన్నారు.వివేకా కుమార్తె వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. తన స్వంత ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారన్నారు. రానున్న ఎన్నికలు పేదలు,పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదని హంతకులకు,రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధమన్నారు. వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి, అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేసే పార్టీలకు మధ్య యుద్ధమని తెలిపారు. నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుల మాన,ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు. సునీతమ్మ న్యాయ పోరాటానికి తెదేపాతో పాటు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలన్నారు. సునీతమ్మ చెప్పినట్లుగా వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడి జగన్ రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు.

మూడు కొత్త చట్టాలపై పోలీసులకు శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కొత్త చట్టాల గురించి తిరపతి పోలీస్ శిక్షణ కళాశాల వారు గత నెల ఫిబ్రవరి 26వ తేది నుండి మార్చి 2 శనివారం వరకు ప్రతి రోజు రెండు గంటలు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్లో వర్చువల్ తరగతులు నిర్వహించారు. నూతన మూడు కొత్త చట్టాలలు భారతీయ శిక్షా స్మృతి ,నేర విచారణ ప్రక్రియ స్మృతి,భారతీయ సాక్షాధార చట్టంలను భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి వాటి స్థానాలలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్ఎ) అను నూతన చట్టాలను భారత ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. నూతన చట్టాలు జులై 1వ తేది నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో,నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, ట్రైనింగ్ ఐజి పి.వెంకటరామి రెడ్డి ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని పోలీస్ శిక్షణ కళాశాలల అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు.దీనిలో భాగంగా తిరపతి పోలీస్ శిక్షణ కళాశాల వారు చిత్తూరు,తిరుపతి,నెల్లూరు,పల్నాడు,బాపట్ల, గుంటూరు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు,సిబ్బందికి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్లో వర్చువల్ తరగతులు నిర్వహించారు.మొదటి దశ శిక్షణలో మొత్తం 6 జిల్లాల నుండి సుమారు 2,900 మంది తమ తమ పోలీసు స్టేషన్‌లు,అధికార కార్యాలయాల నుండే హాజరై నూతన చట్టాల గురించి తెలుసుకున్నారని తెలిపారు.ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మొదటి దశ శిక్షణలో బాపట్ల జిల్లా నుండి బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, జిల్లాలోని ఇతర విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది మొత్తం సుమారు 345 మంది హాజరైయ్యారు.మార్చి నెల 11వ తేది నుండి 16వ తేది వరకు జరగనున్న రెండవ దశ శిక్షణలో రేపల్లె,చీరాల సబ్ డివిజన్‌లలోని పోలీస్ అధికారులు,సిబ్బంది హాజరుకానున్నారని తెలిపారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను.

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు.

పనిచేయువలసిన మండలాలు : అమర్తలూరు, భట్టిప్రోలు, చిన్నగంజాం, ఇంకొల్లు, జె.పంగలూరు, కొరిశపాడు, నగరం, సంతమాగులూరు, చుండూరు

గమనిక : ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 96181 98627

విశాలాంధ్ర కార్యాలయం,
సిబిజెడ్ చర్చి వెనుక, శృంగారపురం, బాపట్ల